సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
బుధవారం 19 జూన్ 2024 పేజీలు 8

- కాంగ్రెస్‌లో చేరనున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ?
- టచ్‌లోకి మరో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ !
- త్రిశంకుస్వర్గంలో జడ్‌పి చైర్‌పర్సన్ రాజకీయ భవిత !
- చక్రం తిప్పుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు
- కాంగ్రెస్ శ్రేణుల్లో భిన్నాభిప్రాయాలు

# మారనున్న నడిగడ్డ రాజకీయం ?




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నడిగడ్డ ప్రాంతమైన జోగులాంబ గద్వాల జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. టిఆర్‌యస్ పార్టీ నుండి రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. గద్వాల్ నియోజకవర్గంలో టిఆర్‌యస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే పార్టీ మారే విషయంపై తీవ్రస్థాయిలో చర్చించాయి. నియోజికవర్గంలో అధికార పార్టీ నాయకులు చెప్పిందే వేదంగా పనులు జరుగుతున్నాయి అని పోలీసు కేసుల నుండి మొదులుకొని అభివృద్ధి కార్యక్రమాల వరకు టిఆర్‌యస్ శ్రేణులకు ఇబ్బందులు కలుగుతున్నాయి అని ఎమ్మెల్యే అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేరేవిధంగా ఒత్తిడి పెంచినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేరితే స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జడ్‌పి చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య పరిస్థితి ఏమిటి అని చర్చ జరుగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన సరిత రెండవ స్థానంలో నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రోత్సహంతో జడ్‌పి చైర్మన్ సరిత నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్లను కలుపుకొని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలుపుకు విశేషంగా కృషిచేశారు. ఇప్పుడు తాజా పరిమాణాలతో సరిత రాజకీయ భవిష్యత్తు త్రిశంకుస్వర్గంలో పడింది. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు నడిగడ్డ రాజకీయాలపై ఫోకస్ పెట్టారు.
తనతో ఎంతో సానిహిత్యం ఉన్న గద్వాల మిగతా 2లో

## పెద్దమందడి పీహెచ్‌సీ సిబ్బందికి..

# నిర్లక్ష్యపు జబ్బు

- పేరుకు మాత్రమే 24 గంటల ఆసుపత్రి
- వైద్య సేవలు మాత్రం నిల్..!
- రోగులకు సకాలంలో అందని వైద్యం
- వారంలో ఇది రెండవసారి





**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం పెద్దమందడి ప్రభుత్వ ఆసుపత్రిని 24గంటల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసివైద్య సిబ్బంది, డాక్టర్లను నియమించింది. కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసే కొంతమంది సిబ్బందికి నిర్లక్ష్యపు జబ్బు పట్టుకున్నట్లు తెలుస్తుంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఉదయం 7 గంటల నుండే ఆసుపత్రిలో వైద్య సేవలకోసం వస్తుంటారు. కానీ ఇక్కడ మాత్రంసిబ్బంది అందుబాటులో ఉండరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత 5 రోజుల క్రితం పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన ఓ మిగతా 2లో

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 14 మంది

# వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఫార్మసిస్ట్ పై సస్పెన్షన్ వేటు
- కంటి సమస్యలతో వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. మంగళ వారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతివార్డును సునిశితంగా పరిశీలించి అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్‌లు ఎంత మంది నిర్దేశిత సమయానికి వచ్చారని రిజిస్టర్ లో పరిశీలించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు 14 మందితో పాటు మరో నలుగురు వైద్య సిబ్బంది గైర్ హాజరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రతిరోజు వారి హాజరు వివరాలను తెలిపే బయోమెట్రిక్ యంత్రంలో గల వారి వివరాలను ప్రింటు తీసి ఇవ్వాల్సిందిగా ఇంచార్జ్ సూపరింటెండెంట్ కు కలెక్టర్ ఆదేశించారు. విధులను సరిగా నిర్వహించని 14 మందికి షోకాస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఫార్మసి స్టోర్ తనఖీ చేసి స్టాక్ వివరాలు, రిజిస్టర్లు సరిగా నిర్వహించకపోవడం పట్ల ఫార్మసిస్టును వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కంటి వైద్య చికిత్సకు సంబంధించిన ల్యాబ్ ను పరిశీలించి, కంటి సమస్యలతో వచ్చే పేషెంట్లకు వెంటనే మెరుగైన చికిత్సలు అందించే విధంగా ఆపరేషన్ థియేటర్ ను జులై, 1 నుండి పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. 50 పడకల వార్డులో పేషెంట్లను (పురుషులను) మిగతా 2లో

# కాగిత రహిత కార్యకలాపాలను కొనసాగించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాలలో కాగిత రహిత (ఈ - ఆఫీస్) కార్యకలాపాలను కొన సాగించాలని నారాయ ణపేట జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ అన్నారు. రెండు రోజుల క్రితం జిల్లా నూతన కలెక్టర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించగా, మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్ కు తమ తమ పేర్లు, నిర్వహిస్తున్న శాఖల గురించి సంక్షిప్తంగా తెలిపారు. ఈ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు తమకు కేటాయించిన శాఖలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. గత కలెక్టర్ మాదిరిగానే తాను కూడా అందరూ అధికారుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా అధికారుల్లో చాలా మంది సీనియర్ అధికారులు ఉండటం పరిపాలన పరంగా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇక నుంచి మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించి ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ చేస్తామని ఆమె పేర్కొన్నారు. అంతకు ముందు కలెక్టర్ ను పరిచయం చేసుకున్న జిల్లా అధికారులందరూ తమ తమ శాఖలకు సంబంధిం చిన ప్రగతి పనులు, ప్రభు త్వ లక్ష్యం, ప్రస్తుత స్థితి పై కలెక్టర్‌కు నివేదికలను సమ ర్పించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్త ల్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏవో నర్సింగరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మారనున్న నడిగడ్డ రాజకీయం ?

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించడం ద్వారా టిఆర్‌యస్‌నుదెబ్బకొట్టెందుకు జూపల్లి ప్రయత్నిస్తున్నారు. రాజకీయంగా తనకు శత్రువు అయిన మాజీ వ్యవసాయ శాఖామంత్రి యస్.నిరంజన్ రెడ్డికి సన్నిహితులుగా ఉన్న జడ్‌పిచైర్మన్ సరితను కట్టడి చేసేందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. గద్వాలతోపాటు పక్కనున్న నియోజికవర్గం నుండి కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్ పార్టీకి టచ్‌లో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంలో ఎక్సైజ్ శాఖామంత్రి కీలకంగా వ్యవహరిస్తున్నారు అని సమాచారం. అయితే ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నప్పటికిని కొన్ని కండీషన్లు పెట్టినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత పదవి కాలం వచ్చేనెల 3న ముగియ ఉండడంతో ఆమె రాజకీయ భవిష్యత్తుపై నీలి నీడలు అలముకున్నాయి. గద్వాలలోని కాంగ్రెస్ శ్రేణులు మారనున్న రాజకీయ సమీకరణలపై తర్జన భర్జన పడుతు అయోమయంలో పడ్డారు.

## నిర్లక్ష్యపు జబ్బు

(మొదటిపేజీ తరువాయి)

మహిళకు విష పురుగు కాటు వేయడంతో గాయమై రక్తస్రావమైంది. చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే ఆసుపత్రిలో సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడం విశేషం. అలాగే మంగళవారం కూడా మనిగిల్ల గ్రామానికి చెందిన రోగులు వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చారు. ఉదయం 10:30 గంటలు కావస్తున్నా ఆసుపత్రిలో అటు వైద్యులు, ఇటు ఫార్మసిస్ట్ , ఏఎన్‌ఎంలు ఎవరూ కూడా అందుబాటులో లేరు. దీంతో మండలంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రజలకు నమ్మకం సన్నగిల్లిపోతుంది. జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు స్పందించి పెద్దమందడి ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించి పేదలకు వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

***సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూస్తాం..*** మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉదయం 10:30 గంటలైనా ఆసుపత్రిలో సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజులను వివరణ కోరగా సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## 14 మంది వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

అందులోకి షిఫ్ట్‌చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్స్ నమోదు వివరాలు తెలిపే రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్! సూపరింటెండెంట్ డా. నవీన్ క్రాంతి , వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసు పరీక్షకు లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణ

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** సివిల్ సర్వీసు 2025 సంవత్సరంలో పరీక్ష వ్రాసే అభ్యర్థులకు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఎ. స్వప్న, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆర్. ఇందిర మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన బీసీ, ఎస్సీ మరియు ఎస్టీ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా తీసుకోవాలని కోరారు .డిగ్రీ పాసై శిక్షణ పొందగోరు అర్హులైన అభ్యర్థులు ఈనెల 19 నుండి తమ పేర్లను వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 08542 -293790 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## నిధమ్ లో టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ( నిధమ్) గచ్చి బౌలి, హైదరాబాద్ లో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది .తెలంగాణా ప్రభుత్వ ఆమోదిత కళాశాల నిదిమ్ లో ఇంటర్ ,డిగ్రీలో బీఎస్సీ, బీబీఏ , ఎంబీఏ అడ్మిషన్ల ప్రక్రియ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీ లలో పని చేసే అవకాశం లభిస్తుంది. క్యాంపస్ ఇంటర్వ్యూ లతో పాటు దేశంలోని హాస్పిటాలిటీ ఇండస్ట్రీ లో అనేక అవకాశాలు లభిస్తాయి. జాతీయ స్థాయి విద్యా విధానంతో నిధిమ్ లో ఉన్నత ప్రమాణాలతో కోర్సులు అందిస్తున్నది. అడ్మిషన్, ఇతర వివరాలకు హైదరాబాద్ లో వున్న నిధమ్ 9553700034 లేదా 9553700035 నెంబర్ లో సంప్రదించగలరు.

# టీమ్ వర్క్‌గా సమన్వయంతో పని చేయాలి

### - అధికారులతో జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి సమావేశం





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు టీమ్ వర్క్‌తో పని చేయాలని, కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని నూతన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో వివిధ శాఖల జిల్లా అధికారులతో నూతన జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సమస్యలు ఆయా శాఖల వారీగా అధికారులు సమావేశం లో వివరించారు. అన్ని శాఖల అధికారుల సహకారం తో జిల్లాను అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ప్రజా వాణి ద్వారా ప్రజల నుండి వచ్చే దరఖాస్తులు పరిష్కరించడంలో గుణాత్మకంగా సమస్యలు పరిష్కారం చూపాలని అన్నారు. వర్షాలు పడుతున్నందున వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ ల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్యం, వ్యాధుల నివారణకు అన్ని ముందస్తు కార్యక్రమాలను కార్యాచరణ ప్రణాళిక ననుసరించి చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా వానా కాలం సాగు పంటల విస్తీర్ణం,పంటల సాగు,ఎరువులు,విత్తనాల సరఫరా గురించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు.విత్తనాలు,ఎరువుల సరఫరా గురించి ప్రతి రోజు రిపోర్ట్ చేయాలని సూచించారు.విద్యా శాఖ ద్వారా పాఠశాలలు ప్రారంభం కాగానే ఒక జత యూనిఫాం,పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు సరఫరా చేసినట్లు,అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో అత్యవసర రిపేర్ పనులు 5 రకాల పనులు చేపట్టి నట్లు,మొదటి ,రెండవ దశలో 642 పాఠశాలల్లో పనులు చేపట్టి నట్లు తెలిపారు. మొదటి దశలో చేపట్టిన 490 పాఠశాలల్లో పనులు పూర్తి కావచ్చినట్లు తెలిపారు. రెండవ దశలో 152 పాఠశాలల్లో పనులు పురోగతి లో నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఎస్.సి.అభివృద్ధి శాఖ,ఎస్.టి.,బి.సి., మైనార్టీ,ఇంటర్ మీడియర్ విద్య,వైద్య ఆరోగ్య శాఖ,పౌర సరఫరాల శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,పరిశ్రమల శాఖ,మిషన్ భగీరథ, మున్సిపాలిటీలు, గనులు,భూగర్భశాఖ, వివిధ శాఖల వారీగా వివరించారు. ఎటువంటి సమస్యలు %య% ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని ఆమె సూచించారు. ఆయా శాఖల వారీగా ప్రతి నెల రెగ్యులర్‌గా నిర్వహించే సమావేశాలు నిర్వహించి సమీక్ష చేయాలని అన్నారు. శాఖల వారీగా కార్యక్రమాల అమలు సమీక్ష చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### - తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మున్సిపల్ శాఖలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్దతిన విధులు నిర్వహిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం ) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. జడ్చర్ల క్యాంపు కార్యాలయంలో స్థానిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశామన్నారు . రాష్ట్రంలోని మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వం నిర్ణయించబోయే పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్ ను ఆదేశించాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఎమ్మెల్యే ఎమ్మెల్యే స్పందిస్తూ.. రాబోయే 2,3 రోజులలో మున్సిపల్ కార్మికుల తోటి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకొని సమస్యలన్నీ సంపూర్ణంగా వింటూ మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాద్మి శివకుమార్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు మీనాజుద్దీన్ , మాజీ ఎంపీపీ నిత్యానందం, యూనియన్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కే.కృష్ణ, ఉపాధ్యక్షులు, అలివేలు, అంజమ్మ, కేశవులు, విజయకుమార్, ఫిట్టర్ యాదయ్య, ఎలక్ట్రీషియన్ ఎం.డీ.కరీమ్, వాటర్ మెన్, ఎం . వెంకటయ్య, చంద్రమౌళి, బెల్లం జయమ్మ, అనురాధ, అనూష, అరుణ, కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఆంజనేయ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం





**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోమటికుంట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షకోత్సవ వేడుకలను ఎంతో వైభవంగా మంగళవారం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు, హొమాలు,భజనలు పెద్ద ఎత్తున నిర్వహించారు . దేవస్థాన చైర్మన్ ఎత్తపు లక్ష్మణరావు మాట్లాడుతూ శ్రీ అంజనేయ స్వామి దేవస్థానం పునః నిర్మాణం ద్వజస్తంభ ప్రతిష్ట కోసం,ఆలయ అభివృద్ధి కోసం దాతలు రు. 58 లక్షలు శ్రీ ఆంజనేయ స్వామి గుడికి విరాళాలు ఇచ్చారు.గుడి నిర్మాణం కోసం రు. 56 లక్షలు వెచ్చించినట్లు, విరాళాలు ఇచ్చిన వారికి, గుడి నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి గుడి కమిటీ సభ్యులకు.గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గుడి చైర్మన్ ఎత్తపు లక్ష్మణరావు, వైస్ చైర్మన్ దయానందం, కొరుపాల కమలాకర్ ,గుడి స్వామి ఎత్తవు ఆనందరావు,సుధాకర్ రావు ,గుడి శ్రీనివాసులు, చిన్నారెడ్డి ,జంగయ్య, రాముడు,శివ, రామకృష్ణ .మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం అందజేత



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలోనీ ఉమామహేశ్వర దేవస్థానాన్ని హైద్రాబాద్ వాస్తవ్యులు రుమండ్ల నిఖిల్ నవ్యశ్రి దంపతులు వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారని ఎలాంటి ఇబ్బంది లేకుండా రూముల సౌకర్యం పార్కింగ్ షెడ్ సీసీ కెమెరాలు ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని అభివృద్ధిలో భాగంగా మేము సైతం అంటూ ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి 25,116 వేల రూపాయలు ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్. ఈవో శ్రీనివాసులు కి అందజేశారు కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితుల సాయం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని జిల్లెల్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వికలాంగుల సంఘంనేత పెరుమాల్ల కృష్ణ కుటుంబాన్ని తోటి స్నేహితులు పరామర్శించి, కృష్ణ భార్య అలివేల, కూతురు నిత్య లకు 19వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు కుర్మిద్ద మాజీ ఉప సర్పంచ్ విజయ భాస్కర్, మార్చాల అల్లం వంశీ, వీరెడ్డి దామోదర్ రెడ్డి, కటిక రామోజీ, మదన శ్రీను, కర్నాటి రవీందర్ తదితరులు ఉన్నారు.

## జీరో కరెంట్ బిల్లు రేషన్ కార్డులు కొత్తగా గ్యాస్ కనెక్షన్లు చేసుకునే వారికి మంచి సదా  అవకాశం

**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ మండల పరిధిలో గత ఆరు నెలల క్రితం దరఖాస్తు ప్రజా పాలన దరఖాస్తులలో మీకు సంబంధించి అనగా కరెంట్ బిల్లు గ్యాస్ కనెక్షన్ మరియు రేషన్ కార్డ్ నెంబర్ అప్డేట్ వీటిని  గతంలో ఇచ్చిన అప్లికేషన్లో పొందుపరచనీయడల సరియైన ఆధారాలతో వచ్చి మండల పరిషత్ కార్యాలయంలో సరి చేయించుకోగలరు ఇప్పుడు ప్రభుత్వం ద్వారా సంబంధిత అంశాల పైన సరిచేయడానికి



అవకాశం ఇచ్చినందున మండల పరిధిలో ఉన్నటువంటి గతంలో అప్లై చేసిన దరఖాస్తుదారులు అందరు కూడా సరి చేసుకోగలరని తెలియజేయడమైనది. మండలపరిషత్ అభివృద్ధి అధికారి అమ్రాబాద్ ఎంపీడీవో  మోహన్ లాల్ తెలియజేశారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం ఏదుల గ్రామానికి చెందిన బోయ కురుమయ్య (41) మండల పరిధిలోని ఏదుట్ల గ్రామ శివారులో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు ఏఎస్ఐ ఎం చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన బోయ కుర్మయ్య భార్య కృష్ణమ్మ కొడుకుతో కలిసి హైదరాబాదులోని లింగంపల్లి సమీపంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని అయితే కురుమయ్య బిడ్డ అత్తగారైన ఏదుట్ల గ్రామంలో ఎల్లమ్మ



పండుగ అని సోమవారం హైదరాబాద్ నుండి గ్రామానికి వచ్చాడు మంగళవారం ఉదయం గ్రామ శివారులో ఉన్న బావిలో చేపలు పట్టడానికని కురుమయ్య తోపాటు వరుసకు అల్లుడు కలిసి చేపలు పట్టుచుండగా ప్రమాదవశాత్తు వల కాలు కు చుట్టుకొని నీటిలో మునిగి మృతి చెందాడని భార్య కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకు పోయినట్లు తెలిపారు.

# మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహణలో కులవివక్షత తగదు

### - పాఠశాలల్లో వంట వండడానికి ఎస్సీలకు ప్రాధాన్యత కల్పించాలి
### - ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించి మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ఏజెన్సీ నిర్వహణలో కుల వివక్షత కనబరచడం తగదని ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య అన్నారు. మంగళవారం అంబటిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే మధ్యాహ్న భోజన పథకంలో కొన్నిచోట్ల కుల వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. అంటరానితనం నేరమని ప్రభుత్వం చెబుతున్న ఆచరణలో మాత్రం విఫలమవుతున్నదని గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఎస్సీ సామాజిక వర్గం మీద వివక్షత కొనసాగుతున్నదని దానికి కొన్ని వర్గాల వారు అండగా నిలబడడం బాధాకరమని అన్నారు. కుల వివక్షతను రూపుమాపడం అందరి బాధ్యత అని అన్నారు. అంబటిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలో భాగంగా వంట వండడానికి ముందుకు వచ్చిన ఎస్సీ సామాజిక వర్గాల వారికి కేటాయించకుండా గత పదేళ్ల నుండి ప్రతి యేడు దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అంబటిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎస్సీలకు అవకాశం కల్పించాలని కోరారు. పాఠశాలల్లో వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లల నమోదు, హాజరు శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వహణలో నిమ్న కులాలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నేతలు అపరంజమ్మ, చంద్రకళ, ఈశ్వరమ్మ, లక్ష్మి దేవమ్మ, శివమ్మ, చెన్నమ్మ, నర్సమ్మ, ఎంఆర్పీఎస్  నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, బారయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

### - బాధ్యులను కఠినంగా శిక్షించాలి - నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి
### - కోట రమేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో మంగళవారం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోనీట్ పరీక్షను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని ఆయనే సందర్భంగా ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా కార్యదర్శి బి శివ వర్మ నారాయణపేట జిల్లా కార్యదర్శి నాగర్కర్నూల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు డివైఎఫ్ఐవనపర్తి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డివైఎఫ్ఐ నాయకులు మహేష్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు రామకృష్ణ బాలు లక్ష్మణు శివకుమార్ కార్తీక్ ప్రకాష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రామవత్ సంతోష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రామవత్ సంతోష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా రామ వత్ సంతోష్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు, అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో కొందరు అధిక ఫీజులు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అలాంటి పాఠశాలను గుర్తించి వెంటనే గుర్తింపును రద్దు చేయాలని కోరారు, కాలం చెల్లిన బస్సులు, అనుభవం లేని డ్రైవర్లతో బస్సులో నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు, ప్రైవేట్ పాఠశాలలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులు ప్రత్యేక చొరవ చూపి చర్యలు ముమ్మరం చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యశ్వంత్, ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి తరుణ్, జిల్లా కార్యదర్శిలు ప్రకాష్ యాదవ్, అభిషేక్, కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు పరశురాం, అచ్చంపేట తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్, నాగర్ కర్నూల్ తాలూకా ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి, హైదరాబాద్ యూనివర్సిటీ  అన్వేష్, కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ అరవింద్ గౌడ్, తాలూకా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, నరేందర్, ఆంజనేయులు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అవకతవకలపై న్యాయ విచారణ జరపాలి - సిపిఎం జిల్లా కమిటి పిలుపు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** నీట్ అవకతవకలపై న్యాయ విచారణ జరపాలని, ఈనెల 20న ధర్నాలు, ప్రదర్శనలు జిల్లావ్యాప్తంగా చేయాలని జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపు నిచ్చారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగేలా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. మోడీ నాయకత్వంలోని బీజేపీ  పాలనా ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల్లో అవకతవకలు, లీకేజీలు సర్వసాధారణంగా మారాయని విమర్శించారు. విద్యార్థుల జీవితాలు గందరగోళం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రవేశ పరీక్షలు రాశారని వివరించారు. న్యాయ విచారణకు ఆదేశించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 20న జిల్లా కేంద్రాలలో, అన్ని మండలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## పేదింటి ఆడబిడ్డ చదువుకు అండగా నిలిచిన ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన అక్షిత పై చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడంతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పై చదువుల కోసం సాయం చేయాలని విన్న మించారు, వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్ హైదరాబాదులోని కృష్ణవేణి జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కళాశాలలో చేర్పించారు, ఉప్పల వెంకటేష్ కు అక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కడల సంతోష, మల్లేష్, బిఆర్ఎస్వి యువ నాయకులు తాండ్ర తిరుపతి, అల్లుడు కృష్ణ, రాజు, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై సమావేశం



**వంగూరు మేజర్‌న్యూస్:** ఈనెల20వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం గురించి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శృతి అధ్యక్షతనసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శృతిసిహెచ్ఓ సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని పాఠశాల కళాశాల విద్యార్థులతో పాటు అంగన్వాడి బడి నందు చదువుకోనటువంటి పిల్లలకు రేపు మిస్ అయినవారికి 27వ తేదీన ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు వారందరికీ నులిపురుగుల నిర్మూలన టాబ్లెట్ వేయాలన్నారు. కలుషితమైన ఆహారము గాలితో పాటు అపరిశుభ్రమైన చేతుల ద్వారా నులిపురుగులు మన శరీరంలోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నులి పురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసి వారి శారీరక మానసిక ఎదుగుదల లేకుండా ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుందనీ అన్నారు. వీటన్నిటి నివారణకై నులి పురుగుల మాత్రలు భోజనం చేసిన తర్వాత వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైద్య సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు లబ్ధిదారులందరికీ మాత్రలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి సూపర్వైజర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పేట ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లాఅభివృద్ధి సమిష్టి కృషితో సాధ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేటకు కొత్తగా బదిలీపై వచ్చిన జిల్లా కలెక్టర్ ను మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రూప్ 2 గ్రాండ్ టెస్టుల నిర్వహణ

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** బీసీ స్టడీ సర్కిల్ మహబూబ్నగర్ ఆధ్వర్యంలో టిజిపిఎస్‌సి గ్రూప్ -2 గ్రాండ్ టెస్ట్ లను నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎ.స్వప్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు .పరీక్షలను ఆఫ్లైన్ పద్ధతిలో నిర్వహిస్తామని తెలిపారు.స్వప్న వివరాలు తెలియజేస్తూ, మొత్తం నాలుగు గ్రాండ్ టెస్ట్ ల కోసం ఒక్కో గ్రాండ్ టెస్ట్ కి నాలుగు పేపర్ను నిర్వహిస్తామన్నారు. గ్రూప్- 2 కు సంబంధించి గ్రాండ్ టెస్టకు హాజరు కావాలనుకునే ఆసక్తిగల, అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను బిసి స్టడీ సర్కిల్ వెబ్సైట్ నుండి ఆన్లైన్ ద్వారా ఈ నెల 19 నుండి జూలై 5 వరకు వెబ్సైట్లో పొందుపరచాలని తెలిపారు. ఇతర వివరాలకు 08542-293790 నంబర్కు లేదా బీసీ స్టడీ సర్కిల్ మహబూబ్నగర్ మెట్టుగడ్డ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల పదోన్నతిలో న్యాయం చేయాలి

**- జీవో నెంబర్ 2 ను రద్దు చేయాలి - ప్రమోషన్‌కు అడ్డుగా నిలిచిన అడక్వసి అనే పదాన్ని తొలగించాలి**

**- గిరిజన ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షులు కోర్ర నారాయణ**



**బాలానగర్ మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సర్వీసు కాలాన్ని మొదటి అపాయింట్మెంట్ తేదీ నుండి లెక్కింపు చేసి ప్రమోషన్‌లో వారికి న్యాయం చేయాలనీ గిరిజన ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్ కు అడ్డుగా నిలిచినటువంటి అడక్వసి జీవో నెంబర్ 2 రద్దు చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలానగర్ లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడం జరిగిందని బాలానగర్ మండల గిరిజన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు కొర్ర నారాయణ ఓ ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయులు కొర్ర నారాయణ, సరస్వతి బాయి, ప్రధానోపాధ్యాయులు, ఐఈఆర్ పి తులసి, కవిత తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

**- ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్**




**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు (అనుబంధం) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1000 మందికి పైగ పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది వేతన బకాయిల మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కోరుతూ గ్రామాల్లో అతి తక్కువ వేతనానికి పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు దాదాపు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామానికి సేవ చేస్తున్నారు ఇలాంటి శ్రమజీవులకు ప్రతి నెల జీతాలు ఇవ్వాలనే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాలి కానీ జిల్లా వ్యాప్తంగా పెద్ద గ్రామపంచాయతీలో రెండు నెలల నుంచి ఐదు నెలల వరకు చిన్న గ్రామపంచాయతీలో ఏడు నెలల వరకు జీతాలు రాణి దుస్థితి నెలకొన్నది అన్నారు. నెలల తరబడి జీతాలు రాకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయి, వాళ్లు ఏం తిని బతుకుతారనే సోయి ప్రభుత్వానికి ఉండాలి అన్నారు నెలకు కేవలం 9500 మాత్రమే ఇస్తున్నారు. అవికూడా ప్రతినెల సమయానికి రాకపోవడం తో కార్మికులు, వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. వారు పని చేయలేని స్థితిలోకి వెళుతున్నాను. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి లకు, ఎం పి ఓ , ఎంపీడీవో.లకు చెపితే గ్రామ పంచాయతీ అకౌంట్ లో డబ్బులు లేవు అంటూ తప్పించుకుంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. కార్మికుల నెలల తరబడి వేతనాలు లేకుండా ఎలా పనిచేస్తారని అన్నారు. కావున కార్మికులు సరిగా పనిచేయాలంటే ప్రతి నెల తప్పకుండా వేతనాలను సమయానికి ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బకాయిగా ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఇకమీదట ప్రతినెల సమయానికి వేతనాలు ఇవ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున కార్మికులతో ఆందోళనలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జి పి నాయకులు భీమన్న వెంకటేశు గోవిందు బుడ్డన్న ప్రేమ రాజు ఆంజనేయులు సవరన్న జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# చెత్త పన్ను తక్షణమే ఎత్తివేయాలి : అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలపై అధిక భారం వేసిన మున్సిపాలిటీ, చెత్త పన్ను సేకరణ తక్షణమే ఎత్తివేయాలని, పాత పద్ధతిలోని చెత్త సేకరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతూ గద్వాల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్ చెత్త పన్ను ఆపివేసి ప్రజలకు క్షమాపణ కోరి, చెత్త పన్ను సేకరణ చేయము అని ప్రకటన చేయడం జరిగిందని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు. గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్ చేసిన ప్రకటన చూసి ఎన్నో రోజులుగా వనపర్తి పట్టణ ప్రజలపై భారం వేస్తున్న మున్సిపాలిటీకి సూచించారు. చట్టంలో లేని వ్యవస్థను ప్రజలపై రుద్దడం నేరమని, ప్రజలు తమ ఇంటి టాక్స్ లో కట్టే పన్నుల్లోనే అన్నీ కలిపి ఉంటాయని వనపర్తి మున్సిపాలిటీలో కొత్తగా చెత్త పన్ను వేయడం దారుణమని, గత సంవత్సరముగా ప్రజల మీద పెట్టిన ఈ భారాన్ని తొలగించాలని గద్వాల కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని వనపర్తి లో కూడా అమలు చేసి అవసరమైతే మున్సిపాలిటీ ద్వారానే ఈ భారాన్ని భరించాలని వారు తెలిపారు. ప్రజలకు క్షమాపణలు చెప్పకున్నా సరే కాని ఈ భారాన్ని తొలగించాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్**



**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** స్థానిక మండలపరిషత్ కార్యాలయం ముందు మంగళవారం గ్రామ పంచాయతీ వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పెంట్లవెల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పెంట్లవెల్లి ఎంపీడీవో ప్రసన్న కుమారికి అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ, జిపి, కార్మిక వర్కర్లకు గత ఐదు నెలల నుండి వేతనాలు రాక వాళ్లు అప్పులపాలై నానక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా వాళ్ల కుటుంబాలు రెక్కాడితేనే గాని డొక్కాడని పేదల బతుకులు వాళ్లవి అని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్లకు సబ్బులు, నూనెలు, బ్లౌజులు, బూట్లు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించి, గుర్తింపు కార్డులు ఇచ్చి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేకుంటే జులై నెల నుండి నిరవధిక సమ్మె చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, మండల అధ్యక్షులు చంద్రయ్య, కార్యదర్శి కృష్ణయ్య, జటప్రోలు కారోబార్ కాజా, కాసిం, లక్ష్మి, శ్రీనివాసులు, చందు, కురుమయ్య, అలివేల, ఈశ్వరమ్మ, అమ్ములమ్మ, బాలరాజు, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఐటీయూ జిల్లా జనరల్ బాడీ సమావేశం

**పాలమూరు మేజర్ న్యూస్ :** సిఐటియు జిల్లా కార్యాలయంలో నేడు జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సిఐటియు అనుబంధ సంఘాలైన గ్రామపంచాయతీ, మున్సిపల్, అంగన్వాడి ,ఆశ, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లు , హమాలీలు ,భవన నిర్మాణ కార్మికులు పెయింటర్స్ ,టైల్స్ అండ్ గ్రానైట్స్, ప్లంబర్స్ మెడికల్ అండ్ హెల్త్, ఎల్ఐసి ,పోస్టల్, టెలికం తదితరంగాల్లోని కార్మిక నాయకులు మండల కమిటీ సభ్యులు స్థానిక రిజిస్టర్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ,రాష్ట్ర జిల్లా వ్యాప్త రంగాల అధ్యక్ష కార్యదర్శులు తప్పనిసరిగ సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## తొలితారం కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ మోటూరి హనుమంతరావుకు ఘన నివాళి




**పాలమూరు మేజర్ న్యూస్ :** స్వతంత్ర సమరయోధుడు ఆంధ్ర ప్రదేశ్ తొలి తరం కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ రాములు మాట్లాడుతూ కమ్యూనిస్టు తొలితరం నేత కామ్రేడ్ . మోటూర్ హనుమంతరావు. విద్యార్థి దశలోనే ఉద్యమంలో పాల్గొన్నాడని, స్వతంత్ర పోరాటంలో అభ్యుదయ మార్గాలలో పయనించి అనేక ఉద్యమాలు నిర్మించారని తెలిపారు.సిపిఎం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యునిగా పొలిట్ బ్యూరొ సభ్యునిగా శాసనమండలి సభ్యునిగా మరియు రాజ్యసభ సభ్యుడిగా పని చేశారని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు నిర్మాణం చేయాలని అనేక పోరాటాలు చేశాడని గుర్తు చేశారు.అనేకమంది కమ్యూనిస్టు కార్యకర్తలని తయారు చేయడంలో ఎంతో కష్ట పడ్డారని తెలిపారు. ప్రజాశక్తి దినపత్రిక వ్యవస్థాపక సంపాదకుడిగా అనేక సంవత్సరాల పాటు పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ కే గోపాల్, నాయకులు చంద్రకాంత్, పద్మ, మోహన్, భరత్, సురేష్, భగవంతు, భాస్కర్, నాగరాజు, రేణుక పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు - రూ.4.66.646 ల ఆదాయం



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంగా దినదినం అభివృద్ధి చెందుతున్న శ్రీకురుమూర్తి స్వామి దేవస్థానం హుండీనీ మంగళవారం లెక్కించారు. స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనం కానుకల రూపేనా హుండీలో వేసిన నగదును ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, సమక్షంలో హుండీ నీ లెక్కించగా రూ4. 66. 646ల ఆదాయం రావడం జరిగిందని ఆలయ ఈవో తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో డి వెంకటేశ్వర్ రెడ్డి అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పళ్ల పోచమ్మకు ఘనంగా బోనాలు




**నారాయణ పేట,టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో బీసీ కాలనీ వాసులు మంగళ వారం రోజున పళ్ల పోచమ్మ కు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బీసీ కాలనీలో ఇంటికో బోనం చొప్పున పోచమ్మ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఉదయాన్నే స్నానం ఆచరించి అమ్మవారికి నైవేద్యం వండుకొని బోనాన్ని తయారుచేసుకొని మహిళలు పిల్లలు పెద్దలు యువకులు పేట రోడ్డు పొడవునా డప్పు చప్పుల మధ్య పూనకాలు ఊగుతూ, యువకుల కేరింతల మధ్య బోనాలు, పళ్ల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల ఉత్సవాలు ఊరేగింపుగా వెళ్లి పళ్ల పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించి కోళ్ళను , మేకలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జడ్పీ చైర్ పర్సన్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గా ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయిని మంగళవారం కలెక్టరేట్ లో కలిసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,జడ్.పి.సి.ఈ. ఓ రాఘవేంద్ర రావు, పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు,ఉద్యోగులు నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూప్ -1 విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్లో గ్రూప్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ మంగళవారం స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు స్టడీ మెటీరియల్ను ఉపయోగించుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు.కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఫ్యాకల్టీ గిరింద్ర చారి, లచ్చయ్య,రామిరెడ్డి పాల్గొన్నారు.

## గున్ముక్ల గ్రామంలో ఘనంగా పోలమ్మ భోనాలు



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండలంలోని గున్ముక్ల గ్రామంలో సంప్రదాయంగా వస్తున్న ఏరువాక పౌర్ణమి ముందు మంగళవారం పోలమ్మ మరియు జములమ్మ భోనాలు ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురువాలని, పంటలు బాగా పండాలని, గ్రామస్తుల పైన అమ్మవార్ల అనుగ్రహం ఉండాలని గ్రామ ఆడపడుచులు బోనమెత్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో చిర్ల బుచ్చన్న ,శ్రీనివాసపురంలో జక్కుల మన్యంల మృతదేహాలకు మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన జక్కుల మన్యం ,చీర్ల బుచ్చన్న కుటుంబ సభ్యులను మాజీమంత్రి పరామర్శించి, మనోధైర్యమిచ్చారు.మాజీ మంత్రి వెంట మాణిక్యం, దేవర్ల నరసింహ, మాధవ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నరేష్, సంపత్ కుమార్ రెడ్డి, చిట్యాల రాము, బాబు నాయక్, మురళీ సాగర్, వీర సాగర్, తిరుపతయ్య సాగర్, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా నూతన కలెక్టర్ శిక్తా పట్నాయక్ ని మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం ఇరుగురు జిల్లాలో ఉన్న పరిస్థితుల గురించి జిల్లా కలెక్టర్ కు తెలిపారు.

## ఘనంగా లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు అభిమానులు



**బాలానగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా గిరిజన నాయకుడు బాలానగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలను బాలానగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తో పాటు ఇతర ముఖ్య నాయకులు హాజరై కేక్ కట్ చేయించి సన్మానించి లక్ష్మణ్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సన్మానించినప్రతి ఒక్కరికిలక్ష్మణ్‌నాయక్‌ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు.

## నీట్ పరీక్ష లీకేజీలకు నరేంద్ర మోడీ బాధ్యత వహించాలి : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో నీట్ రద్దు చేయాలని ధర్నా, పేపర్ లీకేజీకి నిరసన చేపట్టారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరీక్ష సందర్భంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, జిల్లా ఇంచార్జ్ జె.రమేష్, గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి చదివిన విద్యార్థులు నీట్ పరీక్ష పేపర్ లీకేజీతో నష్టపోయారన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతుందని వారు ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు. ఒకే కేంద్రంలో ఆరుగురికి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు లీకేజీ పై సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దుచేసి వీలైనంత త్వరగా మళ్లీ పరీక్షలు జరిపించాలన్నారు. రద్దు చేసే దాకా పోరాటం కొనసాగి స్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్, మహేష్, చంద్రశేఖర్, మోహన్, రాము, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంను అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** డీసీఎం వాహనాన్ని ఆ జాగ్రత్తగా నడిపి తన కారును డ్యామేజ్ చేశారని, డీసీఎం డ్రైవర్ పై చట్టరీ చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ నుండి తిరుపతి వెళుతున్న శ్రీలత మంగళవారం రాజాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేసింది. కారులో తిరుపతి వెళుతుండగా రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామ సమీపంలో టీజీ 12 టి 0875 గల డీసీఎం డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ తన కారును ఢీకొన్నాడని తన కారు డోరు డామేజ్ అయ్యిందని కారులో ప్రయాణిస్తున్న ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు. అతివేగంగా అజాగ్రత్తగా డీసీఎం నడిపిన డ్రైవర్ పై చట్టరీత్యా చర్యల తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె రాజాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్సై రవి నాయక్ తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**ధన్వాడ మేజర్‌న్యూస్:** నులిపు రుగుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. 1 నుండి 2 సంవత్సరముల పిల్లలకు ఆల్బెండజోల్ సగంమాత్ర పొడిచేసి నీటితో కలిపి వేయవలెను, 2 నుండి 5 సంవత్సరముల పిల్లలకు ఒక మాత్ర పొడి చేసి నీటితో కలిపి వేయాలి, 6 నుండి 19 సంవత్సరముల పిల్లలు ఒక మాత్ర చప్పరించి మింగవలెను డాక్టర్ కీర్తి వైద్యాధికారి అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమం నందు వైద్య సిబ్బంది కతలప్ప శోభారాణి పి ఎహె యం , మరియు పద్మ, శ్రీ దేవి, వరలక్ష్మి ఎన్‌యంలు, విజయ లక్ష్మి, అనూరాధ, చంద్రకళ, శాంతి ఆశలు అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



## అంగరంగ వైభవంగా పోలేరమ్మ బోనాల మహోత్సవం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సీపూర్ గ్రామములో మంగళవారము రోజు అంగరంగ వైబవంగ పోలేరమ్మ బోనాల పండగ జరుపుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నటువంటి ఈ పోలేరమ్మ బోనాల జాతరను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి బోనంతో పాటు, బోనాలతో ఊరేగింపుగా బయలుదేరారు. ఈ సంవత్సరం అంతయు వర్షాలు పడుతూ పాడిపంటలతో వర్ధిలి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అమ్మవారి ఆశీస్సులు మా యందున ఉండాలని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా మహిళలు ఎంతో శ్రద్ధతో బొడ్డెమ్మలతో పాటలు పాడుతూ కురువ డోలతో ఆడుతూ ఆడుతుండగా భక్తులు ఎంతో శ్రద్ధతో తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు మహిళలు వివిధ పార్టీల నాయకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రమాదం దురదృష్టకరం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** పశ్చిమ బెంగాల్ లోని న్యుజల్పాయిగుడి రైల్వే ప్రమాదం దురదృష్టకరమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన వడ్డేపల్లి మండల పరిధిలోని జిల్లేడుదిన్నే గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఒక ఏడాదిలోనే నాలుగు రైల్వే ప్రమాదాలు జరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమైనని ఈ సంధర్భంగా ఆయన అన్నారు. ఒడిస్సా లోని బాలసోర్ రైల్వే ప్రమాద ఘటనలో సుమారు 290 మందికి పైగా ప్రజలు చనిపోయారని అన్నారు. అదేవిధంగా విజయనగరం రైల్వే ప్రమాద ఘటనలో సుమారు 14 మంది చనిపోయారని ఆయన పేర్కొన్నారు. 2024 జూన్లో పంజాబ్లో జరిగినా రైల్వే ప్రమాద ఘటనలో పలువురు గాయపడడం జరిగిందని.. దీనికి కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు. ఒక్కొక్క బాధ్యత కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా తో పాటు ఉద్యోగ సౌకర్యాలను కలగజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలను చెల్లించాలన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.60 లక్షలు చెల్లించడంతో పాటు.. మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మృతులకు మౌనం వహించి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో మండల నాయకులు డేవిడ్, రమేష్, రవి,జాన్, సిద్ధార్థ్, భీముడు ఇతరులు పాల్గొన్నారు.

## వీడిన ఉత్కంఠట గుర్తు తెలియని శవం లభ్యం





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్మశాన వాటిక న వీంవంలో గుంతలు తవ్వి పూడ్చడం అనుమానాలకు తావిచ్చిం ది. ఇటీవల కురిసిన వర్షాలతో గుంతలు తవ్వి పూడ్చిన ప్రాంతంగా మట్టి కుంగిపోయింది. చుట్టుపక్కల పొలాల రైతులు గమనించి రెవెన్యూ పోలీస్ అధికారులకు సమాచారం అందించారు. అయితే సోమవారం మధ్యాహ్నం తాసిల్దార్ వెంకట్రావు కు రేవులపల్లి ఎస్సై విజయ్ కుమార్ కు సమాచారం అందించగా బక్రీద్ సెలవు కావడంతో ఆయన రాలేదు సాయంత్రం అనుమానిత ప్రాంతానికి చేరుకొని పోలీసులతో కలిసి పరిశీలించారు. రాత్రి పోలీస్ లతోపాటు పంచాయతీ సిబ్బందినీ కాపలా ఉంచి మరుసటి రోజు ఉదయము గుంతను త్రవ్వతుండగా పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ సిబ్బంది ఎస్సై విజయ్ కుమార్ సమక్షంలో పంచాయతీ సిబ్బంది గుంతను తవ్వి చూడగా గుంతలో నుంచి కూలిపోయిన శవము బయటికి వెలికి తీశారు. అక్కడే డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించి పూడ్చడం జరిగింది. ఎస్సై విజయ్ కుమార్నువివరణ కోరగా శవం పూర్తిగా కుళ్ళిపోయి ఎముకలు మాత్రమే ఉన్నాయి దీనిని గుర్తు తెలియని శవముగా ఫైల్ చేశారు పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మండల కేంద్రంలోని ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు కుళ్ళిపోయిన శవం అని నిర్ధారించగా గ్రామస్తులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల సంయుక్త దాడులలో 6,67,075/- రూపాయల విలువ గల అంబర్, జర్ధ, గుట్కా ప్యాకెట్ల పట్టివేత






**నారాయణపేట మేజర్న్యూస్:** జిల్లా కేంద్రంలో నారాయణపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు, సంయుక్తంగా పలు కిరాణా షాపులలో దాడులు నిర్వహించి ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ధ, గుట్కా ప్యాకెట్లను, పాన్ మసాలా మరియు పొగాకు జర్ధా కలిపి అమ్ముతున్నందున పట్టుకొవడం జరిగింది. పట్టుబడిన వారి వివరాలు అశోక్ పసారి కిరాణం మరియు గోదాంలో 6,44,865/- రూ. విలువ గల గుట్కా పట్టివేత కే. వెంకట్ రాములు తండ్రి కృష్ణయ్య కు చెందిన కృష్ణ కిరణంలో 13,090/- రూ. విలువ గల గుట్కా పట్టివేత నజీర్ అహ్మద్ తండ్రి అబ్దుల్ చెందిన కిరాణంలో 9120/- విలువగల గుట్కాలు, విమల్, టొబాకో పట్టివేత. ఈ సందర్భంగా పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ధ, గుట్కా ప్యాకెట్లను అక్రమంగా కిరాణంలో నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున ఎస్ఐ గారు పంచనామా అనంతరం సీఐ శివ శంకర్ ఆదేశాల మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అంబర్ జార్ధ, గుట్కాలను నిషేధించినందున వాటిని ఎవరు కూడా రవాణా చేయడం గాని, నిల్వ ఉంచడం గాని, ప్రజలకు అమ్మడం గాని చేయరాదని లేనియెడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ఈనెల 21 న బాల బాలికలకు క్రీడా పాఠశాలలకు ఎంపికలు




**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ ,డివైయస్ఓ వెంకటేష్ శెట్టి ఆదేశాల మేరకు, ఈనెల 21న ఉదయం 9 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో,మక్తల్ నియోజకవర్గస్థాయి క్రీడా పాఠశాలలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు యంఈఓ వెంకటయ్య, నిర్వహణ కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. నియోజకవర్గస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభిస్తారని వారు తెలిపారు.నియోజకవర్గంలోని కృష్ణ, మాగనూర్, మక్తల్ ,నర్వ, ఊట్కూర్ మండలాలలో, ప్రభుత్వ ,ప్రైవేటు ప్రస్తుతము 4 వ తరగతి చదువుతున్న బాల బాలికలు 2015-09-01 నుండి 2016-08-31 మధ్యన జన్మించిన బాల బాలికలు క్రీడా పాఠశాలకు ఎంపికలకు అర్హులని వారు తెలిపారు .ఈ క్రీడా పాఠశాల ఎంపికలలో పాల్గొను బాల బాలికలకు ఎత్తు, బరువు, స్టాండింగ్ జంప్, 30 మీటర్ల పరుగు ,మెడిసిన్ బాల్ త్రో, 6ఐ10 సెటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సబిలిటీ, 800 మీటర్ల పరుగు నిర్వహించి, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని ఈ నెల 29న జిల్లాలో జరుగు జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు పంపుతామని వారు తెలిపారు. ఈ ఎంపికలను ఈ నెల 21న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో నిర్వహిస్తామని ,ప్రతి పాఠశాల నుండి ఎత్తయిన ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురు బోనఫైడ్ తో పాల్గొనాలని వారు తెలిపారు. ఈ క్రీడా పాఠశాలల ఎంపికలలో పాల్గొను బాలబాలికలు ఈనెల 21న ఉదయం 9 గంటలకు మక్తల్ మినీ స్టేడియంలో విశ్రాంత పిఈటి,బి.గోపాలం దగ్గర రిపోర్ట్ చేయాలని యంఈఓ వెంకటయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో యంఈఓ వెంకటయ్య, హెచ్ యం అనిల్ గౌడ్, విశ్రాంత పీఈటి బి. గోపాలం, పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్ ,అల్తాఫ్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఘన వీడ్కోలు



**నారాయణపేటటౌన్, మేజర్న్యూస్:** జిల్లా కలెక్టర్గా రెండేళ్ల పాటు విధులు నిర్వర్తించి, జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకుని, ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐ.ఏ.ఎస్ల బదిలలో భాగంగా పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వెళ్తున్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు మంగళవారం జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. నారాయణ పేటలోని కలెక్టర్ క్యాంపు (బంగ్లా) కార్యాలయంలో మంగళ వారం మక్తల్ ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసి శాలువా, పుష్పగుచ్ఛ%శీ% ఇచ్చి సన్మానించారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ బదిలీ పై వెళ్తున్న కలెక్టర్ కోయ శ్రీ హర్షను సన్మానించి ఘన వీడ్కోలు పలికారు. అలాగే మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ రాంకిషన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్, డిఆర్డిఏ రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణమా చారి, డి.పి.ఆర్.ఓ ఎం. ఏ. రషీద్, మత్స్య శాఖ అధికారి రానా ప్రతాప్, ఏ. ఓ. నర్సింగ్ రావు తో పాటు అధికారులు వెంకట్ రెడ్డి, రంగారావు, దేవసేన, డి.టి.ఓ. యాదగిరి, పాల్, రాములు, జిల్లా అధికారులు తదితరులు కలెక్టర్ కోయ శ్రీ హర్షను శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళ్తున కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అభివృద్ధిలో రెండేళ్ళ పాటు తనకు సహకరించిన జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనం చేసే వృత్తి ఏదైనా సరే నిబద్ధత, చిత్తశుద్ధి తో చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ఆయన సూచించారు.

## సీనియారిటీ ప్రాతిపదికన ఎస్జీటీలుగా ప్రమోషన్లు కల్పించాలి - టిజియూఎస్ డిమాండ్



**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయుల బదిలీ మరియు ప్రమోషన్లలో భాగంగా ప్రమోషన్లలో ఉపాధ్యాయుల జాయినింగ్ డేటు ప్రాతిపదికన ప్రమోషన్లు కల్పించాలని టిజీయూఎస్ సంఘపక్షాన తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే గోవింద నాయక్, బాసు నాయక్, బాల పీర్ ,జిల్లా అధ్యక్షులు తారా సింగ్, జిల్లా జనరల్ సెక్రెటరీ కే హీరోలాల్ రాథోడ్ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కు వినతిపత్రం అందజేశారు. డేట్ ఆఫ్ అక్వైరింగ్ను తొలగించాలని దీనివలన ఎస్సీ, ఎస్టీ బీసీ అండ్ ట్రెండ్ టీచర్స్ కు పదోన్నతి కల్పించుటకు డేట్ అఫ్ అక్వైరింగ్ ఆటంకంగా మారిందని అన్నారు జీవో నంబర్ 2 అడక్టరీ రోల్ ఆఫ్ రిజర్వేషన్ ఆర్ ఓ ఆర్ ఇన్ ఫీవర్ ఆఫ్ ఎస్సీ ,ఎస్టీ, పిహెచ్సి ఇన్ ప్రమోషన్ లో అడాక్సి అనున్నది గొడ్డలిపెట్టుగా మారిందని అన్నారు. జనరల్ సీనియారిటీ ప్రమోషన్ పొందినప్పటికీ ఎస్సీ, ఎస్టీ పిహెచ్సి కోటా క్రింద పరిగణించడం వల్ల పదోన్నతి అనేది అందరి ద్రాక్షగా మారిందని అన్నారు. తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి అన్నారు. డేట్ అఫ్ అక్వైరీని తొలగించి డేట్ ఆఫ్ జాయినింగ్ ను ప్రామాణికంగా పరిగణించి తదుపరి పదోన్నతి కల్పించాలని అన్నారు. జీవో నంబర్ 2ను అడెక్వసిని రద్దు చేయాలని డిఇఓ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సెవ్యా నాయక్, శ్రీనివాస్ నాయక్, నారాయణ, రవి, లక్ష్మణ్ నాయక్, శ్రీను, లక్ష్మణ్ ,కే శంకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అందని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయి సిబ్బంది




**పదర, మేజర్‌న్యూస్:** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు, గ్రామపంచాయతీని నమ్ముకొని నిరంతరం పనిచేస్తున్నామని ఇచ్చే జీతం తక్కువ దానికి తోడు సకాలంలో ఇవ్వకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని సిబ్బంది ఆరోపిస్తున్నారు, గ్రామపంచాయతీ అని తప్ప ఇతర పనులు చేసుకోవడానికి అవకాశం ఉండదని దీంతో కుటుంబాలను పోషించడం, పిల్లలను చదివించుకోవడం తదితర అవసరాల కోసం అనేక కష్టాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ విషయంపై అధికారులకు తెలిపిన స్పందించడం లేదనిసిబ్బంది ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన ఐదు నెలల వేతనాలు చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంతా మా ఇష్టం
### - తూతూ మంత్రంగా కాలువను ఏర్పాటు చేసిన వెంచర్ నిర్వాహకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని సర్వే నెంబర్ 760లో ఏర్పాటు చేసిన వెంచర్‌లో కుమ్మరి కుంట కాల్వను కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు చేశారని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఇరిగేషన్ డిఈ ప్రియాంక, జేఈలు రాఘవేందర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, గత వారం రోజుల క్రితం వెంచర్ ను పరిశీలించి కుమ్మరి కుంట కాల్వ కబ్జా కు గురైందని అధికారులు నిర్ధారించారు, కబ్జా చేసిన కాలువను యధావిధిగా ఉంచాలని అధికారులు వెంచర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది, అంతా మా ఇష్టం అన్న చందంగా అధికారుల ఆదేశాలను బేఖాతార్ చేస్తూ తూతూ మంత్రంగా చిన్న కాల్వను ఏర్పాటు చేసి వెంచర్ నిర్వాహకులు చేతులు దులుపుకున్నారు, పట్టణ నడి ఒడ్డున ఉన్న కుమ్మరి కుంట కాల్వ కబ్జా చేయడంపై రియల్ వ్యాపారుల ఆగడాలు ఏ విధంగా ఉన్నాయో చెప్పకనే చెప్పవచ్చు, దీనిపై ఇరిగేషన్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## తీలేరు పంప్ హౌస్ నుండి కోయిల్ సాగర్‌కు నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలంలోని, తీలేరు గ్రామ సమీపం దగ్గర గల తీలేరు పంప్ హౌస్ నుండి కోయిల్ సాగర్ జలాశయానికి మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నీటి పంపింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవుతుండగానే మహారాష్ట్ర కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు జూరాలకు నీళ్లు వస్తున్నాడంతో ముందస్తుగానే కోయిల్ సాగర్ కు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు అన్నదాతలకు పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, తీలేరు గ్రామ మాజి సర్పంచి రేవతమ్మ, మరికల్ మండల అధ్యక్షుడు వీరన్న నారాయణపేట జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల సీనియర్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, తీలేరు ఎంపీటీసీ సునీత, దండు రాములు, టైసన్ రఘు, జంగిడి ఆంజనేయులు, రామకృష్ణ , రాఘవేందర్, రామకృష్ణారెడ్డి, అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న గీతాంజలి పాఠశాల యాజమాన్యం...?

**- తమ పిల్లలకు పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి...! - విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**
**- కంపు వాసన కొడుతున్న మరుగుదొడ్లు - వృధాగా వేలాడుతున్న పాత ఫ్యాన్ రెక్కలు**







**బాలానగర్ మేజర్‌న్యూస్:** బాలనగర్ మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాలలో పాఠశాల యాజమాన్యం అధిక ఫీజుల దోపిడీకి పాల్పడుతుందని? పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన కనీస సౌకర్యాలు కూడా ఈ ప్రైవేటు పాఠశాలలో కరువయ్యావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని అధిక పీసులపై ప్రశ్నించారు. పాఠశాల యాజమాన్యమే టెక్ట్స్ బుక్స్ కోసం, యూనిఫామ్ కోసం ప్రైవేట్ దందాను కొనసాగిస్తుందని ! ఆరోపిస్తున్నారు. ఎవరైనా తల్లిదండ్రులు తమ పిల్లలను మొదటి సారిగా పాఠశాలలో చర్మించినప్పుడు కనీసం పాఠశాలను పైకి వెళ్లి చూస్తే అనుమతి కూడా ఉండదని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల పైకి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. అద్వాన స్థితిలో మరుగుదొడ్లను చూసి ఆశ్చర్యపో యారు. పాఠశాల తరగతి గదిలో పాత ఫ్యాన్లు వేలాడుతున్న దృశ్యాలను చూసి మతిభ్రమించారు. విద్యార్థులు తాగేందుకు స్వచ్ఛమైన నీరు కూడా కరువైందని తెలిపారు. దోమలు ఈగలు మురికివాసన కంపుతో తమ పిల్లలకు డెంగు మలేరియా లాంటి వ్యాధులు వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. గతంలో పలువురికి అంటువ్యాధులు సోకితే ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సకు వేలాది రూపాయలను ఖర్చు చేసుకున్నామని వాపోయారు. ప్రయివేటు పాఠశాలలో ఇంత దారుణాలు జరుగుతున్న సంబంధిత విద్యాధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సొంత ఖర్చుతో సర్కారు బడి పిల్లలకు బూట్లు : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు జడ్చర్ల నియోజకవర్గంలోని 274 ప్రభుత్వ పాఠశాలల్లోని 53 వేల పైచిలుకు విద్యార్థులందరికీ తన సొంత నిధులతో బూట్లు పంపిణీ చేయనున్నట్లుగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుడ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆగస్టు చివరి లోగా తమ కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను కమిటీలుగా వేసి ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సైజులు తీసుకొని విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తామని అన్నారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ఖరీదైన బూట్లనే అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో జడ్చర్లలోనే మొదటిదని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ వారం రోజులలో పాఠశాలలో తన స్నేహితుల సహకారంతో 20 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 20 టీవీలు కూడా తెప్పించామన్నారు. ఎలక్షన్ కోడ్ ఉండడంవల్ల అవి పాఠశాలలో అమర్చలేకపోయామని... తొందర్లోనే ఆ టీవీలను పాఠశాలలో అమర్చి విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి, ఆన్లైన్ క్లాసులు వినడానికి ఉపయోగపడేలా చేస్తామని అన్నారు. ఇది ఇలా ఉండగా గత నెలలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తారీకున రైతులకు రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా జరుగుతదన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తామని తెలిపారని, అది కచ్చితంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంజులాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మీనాజుద్దీన్, మాజీ ఎంపీపీ నిత్యానందం, కాంగ్రెస్ రైతు నాయకులు జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకుడు బాదిమీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ప్రభుత్వ బడులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం 2000 కోట్ల రూపాయలు కేటాయించిందని, ప్రభుత్వం ఇప్పటికే 11 వేల పోస్టులతో మెగా డీఎస్ కి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, తెలిపారు. సమస్యల పరిష్కారానికి త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని, ప్రభుత్వ బడుల్లో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల చేరికలను పెంచాలని, ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పన, విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903